తప్పింది" చెప్పడం ముగించాడు ప్రేమదాసు

కొంచెంసేపు మాట్లాడ లేకపోయాడు ప్రేమారావు.

తర్వాత "క్షమించండి దాసుగారూ. సావిత్రి మిమ్మల్ని అపార్థం చేసుకుని వుంటుంది. ఆమె విషయం నేను చూసుకుంటాను. ఈ లోగా మీరు మరో అమ్మాయిని ప్రేమించండి సెలక్టు చేసుకొని" అంటూ వెళ్ళి ఫోటోలు తీసుకొచ్చాడు ప్రేమారావు.

"వద్దుబాబో ... నన్నిలా బ్రతకనివ్వండి ... నాకిప్పుడు ఎవర్నీ ప్రేమించాలని లేదు నాకు బ్రతకాలని వుంది" అని కుంటుతూ మెట్లు దిగి పోయాడు ప్రేమదాసు. అలా వెడుతున్న ప్రేమదాసుని చూస్తున్న ప్రేమారావుకు కొంచెం జాలి కలిగింది.

సమాప్తం.


## చందా వివరాలు

| | |
|---|---|
| విడి ప్రతి | రు. 2-00 |
| సంవత్సర చందా | 25-00 |
| (ఆగస్టు 15 సంచిక విడి ప్రతి 3-00) | |
| సంక్రాంతి స్పెషల్ | 5-00 |
| మొత్తంగా | 30-00 |

## అనామిక ప్రకటన రేట్లు

| | |
|---|---|
| కవరు పేజీ | రు. 800-00 |
| 2 & 3 కవరు పేజీలు | 300-00 |
| ఓపెనింగ్ | 250-00 |
| పూర్తి పేజి | 200-00 |
| పేజిలో సగం | 100-00 |

"అనామిక" అన్ని హిగ్గిన్ బాదమ్సు, రైల్వే బుక్ స్టాల్సులోను దొరుకుతుంది.

సాయంకాలం ఆరుగంటల లోకల్ కెవల్ బారక్స్ చేరగానే బిలబిలమంటూ ఎక్కాం ఆఫీసు జనమంతా ! అది చిట్ట చివరి కంపారుమెంట్. అందులో నలుగు రైదుగురు పాసింజర్స్‌కంటే ఎక్కువ మంది లేరు. అసలు బొల్లారంనుంచి సాయంకాలంపూట సికింద్రాబాద్ వచ్చే జనం తక్కువగా ఉంటారు. పై స్టేషన్లలోకాని జనం రద్దీ ఎక్కువ కాదు.

రైలు కదిలింది. మా మిత్రులు కొంతమంది తీరికగా ఒకచోట చేరి ఆఫీసు రాజకీయాలు, సెంట్రల్ గవర్న మెంటువారు ప్రకటించిన డి. ఎ. (కరువుభత్యం) గురించి తీవ్రమైన చర్చలోపడ్డారు. మరి నలుగురు ఓ పక్కగా కూచుని పేకాట మొదలెట్టారు. రైల్వేగాంగు' కూలీలు దారి కడ్డంగా పెట్టిన పలుగులు, పారలు, తప్పుకుని ఓ చోట కూచుందామని రెండడుగులు వేశాను.

కట్టెలాంటి చెయ్యి నన్ను ఆపింది. పక్కకు తిరిగి చూశాను. విండోపక్కగా ఓ ముసలాడు రెండు కాళ్లూ కడుపులో దాచుకున్నట్టుగా ముడుచుకుని కూచుని నావేపు చూసి ఏమిటో మాట్లాడుతున్నట్టు అనిపించింది ! ముందుకుపోయి కూచునే హడావుడిలోఉన్న నేను చకచక రెండడుగులు వేసి ఒకచోట కూలబడ్డాను.

దగ్గర్లోనే కూచున్న నా వేపుచూస్తూ మెల్లిగా ఆ వ్యక్తి అస్పష్టంగా ఏమిటో గొణగటం గమనించేను. అప్పుడేఇంజను పెట్టిన కూతలో అతని గొణుగుడేమిటో సరిగ్గా వినిపించలేదు.

చిరిగిపోయిన పాత చొక్కా, మురికి పడుతోన్న ముతకపంచె, ముగ్గుబుట్ట లాంటి తల, ఎడమ కనుకొలకులో పుసి కట్టి తెల్లటి ముద్దలా అంటుకుని వుంది. కుడికన్ను కొంచెంగా వాచిఉంది. ఎవరో బిచ్చగాడు కాబోలు అనుకున్నాను. అత నింకా ఏమిటో గొణుగుతూనే వున్నాడు, ఆ గొణుగుడు ఏ బాధలోనా అని విన

# ★★★ కుతి ★★★

# ★ శ్రీ సిందం ★

టానికి ప్రయత్నించేను. పెద్ద దగ్గుతెర వచ్చి తనమాటలను మింగేసింది.

ఆకలా ? దాహమా ? పైసలా? ఏం కావాలతనికి? అతనిబాధ ఏమిటో నాకు అర్థము కాలేదు మిత్రులు కొంత దూరంలో నుంచు ని ఎవరి గొడవలో వాళ్ళున్నారు.

అమ్మగూడ స్టేషన్ వచ్చింది, ట్రెయిన్ ఆగింది, ఎవరో షోకిలా కుర్రాడు ఒక్కడే మా కంపార్టుమెంట్‌లోఎక్కేడు. అలికిడి విని ఆ ముసలాడు మళ్ళా ఏవిటో గొణిగాడు, లోపలికి వచ్చే కుర్రాణ్ణి చేత్తో ఆపి ఏదోసైగ చేశాడు తోసుకువచ్చే దగ్గు తెరని ఆపుకుంటూ!

"ఏంకావాలి తాతా!"షోకిలా కుర్రాడు అడిగేడు.

"ఏక్ బీడీ పిలావ్!" తాత మాటలు అప్పటికి వినిపించాయి.

"హమారే పాస్‌నయ్" అంటూ కుర్రాడు డోర్‌దగ్గరకి పోయి బయటకు చూస్తూ నిలబడ్డాడు.

"ఏక్ బీడీ పిలావ్ బాబా !"

అతని బాధ అప్పుడర్థమైంది నాకు. అతనికి ఒక్కబీడీ కావాలి, అది నావద్ద లేదు, సిగరెట్‌కాని బీడీకాని త్రాగే అల వాటు నాకు లేదు.

దూరంగా మాట్లాడుకొంటున్న మిత్రులవేపు చూశేను. 'చారి' అప్పుడే సిగరెట్ వెలిగిస్తున్నాడు. గబగబా నడచి వెళ్ళి "చారీ! ఓ సిగరెట్ ఇలా తే!"అని అడిగేను.

"రావ్! ఎప్పట్నుంచి ఈ అలవాటు" అన్నాడు చారి వ్యంగ్యంగా నన్ను తేరి పారజూస్తూ.

ఈ క్షణంనుంచే. తొరగా ఓ సిగరెట్ ఇవ్వు!" అన్నాను. క్రితం రోజే ధూమపానంమీద ఓ ఉపన్యాసం లాంటిది దంచేసి ఆఫీసునుంచి స్టేషన్‌కి వచ్చే దోవలో సిగరెట్లుతాగవద్దని హితోపదేశం చేశేను చారికి ! అదంతా ఏకరువు పెట్టి చారి నన్ను ఎగతాళి చేస్తాడేమో నను కున్నాను. కాని ఏ మూడ్‌లో ఉన్నాడో చారి మారుమాట్లాడకుండా ఓ సిగరెట్ అందించేడు. గబగబ వెనక్కి నడిచివచ్చి "ఇదో తాతా!" అంటూ సిగరెట్ తాతకు అందించేను.

'సిగరెట్ నక్కో ! హమ్‌కో బీడీ హోనా' అంటూ ఆ సిగరెట్ కింద విసిరి కొట్టేడు తాత ! సిగరెట్ ఎక్కడో ఓ మూల పడిపోయింది !

పాపం తాతా ! హతాశుడైనట్టు అతని ముఖం చూస్తేనే తెలుస్తోంది. రైలు కదిలి పోతోంది. ముందు స్టేషన్ రామ క్రిష్టాపురంలో నూ ఆఫీసు ప్యూన్లు జంగయ్యకాని బాలయ్యకాని ఎక్కుతారు. ఇద్దరూ బీడీలు తాగుతారు. ఎవరినైనా అడిగి ఓ బీడీ తాతకు ఇప్పించవచ్చు ననుకున్నాను.

తాత గొణుగుడు కొనసాగుతోంది ! శరీరంలో వణుకు వస్తోంది. దగ్గు తెర వచ్చినప్పుడల్లా ఇంతకళ్ళె కింద ఉమ్ము తున్నాడు. అతని దగ్గరికి వెళ్ళటానికే అసహ్యం వేస్తోంది. ఇక అతనికి బీడీ ఎవరిస్తారు ?

రామక్రిష్టాపురం స్టేషన్ వచ్చింది. ఆతురతతో చూశేను ప్లాట్‌ఫారమ్‌మీదికి. ఆఫీసులో లేటుగా బయల్దేరిన వాళ్లు ఆ స్టేషన్‌కి వస్తారు. అదేం చిత్రమో

ఆరోజు ఎవరూ రాలేదు. ముందే ఇ. ఎమ్యీ. కాలేజి నుంచి బస్‌లో సికింద్రాబాద్ వెళ్ళిపోయి ఉంటారనుకున్నాను, నెల మొదటి వారమేకదా। జేబుల్లో పైసలు మెదులుతోంటే బస్సుల్లో పోతారు. పల్చనయితే ట్రైనుకవస్తారు బస్సు కంటె ట్రైను చౌక మరి।

ట్రైను రామకృష్ణాపురం దాటింది. సఫిల్‌గూడ చేరుకుంటోంది.

“ఏక్ బీడీ పిలావ్ బాబా?’ తాత కంపార్ట్‌మెంట్ అంతా కలయాజూస్తూ అక్రోసిస్తున్నాడు.

ట్రైన్ సఫిల్ గూడలో ఆగింది. ఎవరో ఇద్దరు, ముగ్గురు ఎక్కారు చేయి జాపి వాళ్ళందర్ని అడిగేడు తాత। బాబా। ఏక్ బీడీ హైతో పిలావ్।” అని దీనంగా నేనూ ఆతురతగా చూశేను ఎవరైనా ఒక్క బీడి ఇస్తారేమోనని।వాళ్ళు అతన్ని రోతగా చూస్తూ తొలగిపోయి దూరంగా కూచుని మాటల్లోపడ్డారు, ట్రైను మళ్ళా కదిలింది।

“ఏక్ బీటీ పిలావ్ బాబా.”ఆమాటలు నాకు బాణాల్లా గుచ్చుకొంటున్నాయి. సికింద్రాబాద్ స్టేషన్‌లో ఓ బీడికట్టకొని ఇవ్వాలని నిర్ణయించుకున్నాను.

మల్‌కాజ్‌గిరి వచ్చింది, మామిత్రులు అక్కడ దిగిపోయారు. ఆ స్టేషన్‌లో ఎక్కినవాళ్ళు కొంతమంది హడావుడిగా వచ్చి సీట్లు చూసుకుని కూచుండిపోయారు. అందరితో “ఏక్ బీడీ పిలావ్ బాబా” అని మొరపెట్టుకున్నాడు తాత. అతని గొడవ ఎవరిక్కావాలి. ఒక్కరైనా బీడీ తాతకు అందిస్తారేమోనని చూశాను, ప్చ్। ఏవరూ ఇవ్వలేదు. ఓ స్త్రీ మాత్రం ఐదు పైసల బిళ్ళ ఇచ్చింది. విసిరికొట్టేడు తాత। కోపం, విసుగు తాత ముఖంలో కనిపించేయి।

‘పైసే నక్కో. హమ్‌కో ఏక్ బీడీ పిలావ్।’ ఆ కంఠంలో కసి, ఆవేదనతో శరీరం వణుకుతున్నట్టు తోచింది. ఆ బీడీ దొరక్కపోతే ఆ సమయంలో అతను చచ్చిపోతాడేమో ననిపించింది। చేతులు నులుముకుంటూ అటూ ఇటూ చూశేను ఏవరైనా ఒక్క బీడీ ఇస్తారేమోనని। అతని గొడవ పడలేక ఎవరో సిగరెట్ అందించేరు। అదీ ఒక్క విదిలింపుతో కిందపడి పోయింది.

ట్రైన్ మల్‌కాజ్‌గిరి దాటి లాలాగూడ చేరింది।

ఆగగా దిక్కులు చూశేను। ట్రైనులోకి ఎక్కుతోన్న జనాన్ని చూస్తూ – ‘ఏక్ బీడీ పిలావ్ బాబా.’ అని అర్థిస్తున్నాడు తాత। మాట మాటకీ పెదాలు తడుపుకుంటున్నాడు, గుటకలు వేస్తున్నాడు. అతని మొర ఆలకించే వాళ్ళెవరూ ఉన్నట్లు కనిపించలేదు. సిగరెట్ కాని బీడీ కాని తాగటం అలవాటు చేసుకొని నాపై నాకే ద్వేషం పుట్టుకొచ్చింది। నన్ను నేను తిట్టుకున్నాను నాలో నేనే!

లాలాగూడలో ట్రైన్ కదిలింది. వచ్చేదే సికింద్రాబాద్। అక్కడ తాతకు ఓ బీడీకట్ట కొనివ్వచ్చుననుకొన్నాను.

ఇంతలో ఎవరో రన్నింగ్ ట్రైనులో ఎక్కి మాకంపార్టుమెంట్‌లోకి వచ్చేడు. నా పక్కనేవచ్చి కూచుని ‘ఫలక్‌నామా పోత’ అన్నాడు. అవునంటూ తలూపేను.

‘ఏక్ బీడీ పిలావ్। ఇత్నెబాబూ లోగ్ హై।’ అని ఆగి ఆగి హీన స్వరంతో దీనాతి దీనంగా మొరపెట్టుకునే తాత గొంతు అతని చెవిని పడింది।

నెత్తికి చుట్టుకున్న తలగుడ్డ దులిపేడు। జేబులు తడుముకున్నాడు. ఓజేబులోంచి బీడీలు అయిపోయిన ఖాళీ పొట్లం బైటపడింది. నా ప్రాణం ఉసూరుమంది। అతనూ నిరుత్సాహ పడిపోయినట్లయి మళ్ళా వెంటనే ఏదో గుర్తు వచ్చినట్లు చొక్కా పక్కజేబులోకి చేయి పోనిచ్చేడు కాళీ చేయి మళ్ళా పైకి వచ్చింది. మళ్ళా వెంటనే బొడ్లో దోపుకునివున్న ఓ పాత తోలు సంచితీసి అరలు వెతికేడు। చూపుడు వేలుకీ నడిమి వేలుకీ మధ్య ఇరుక్కుని గాలంలో తగులుకున్న చేపలా బైటపడిందో బీడీముక్క। అదీ సగం కాల్చింది। దానివేపూ తాతవేపూ క్షణంసేపు చూశేడు। ఏమనుకున్నాడో ఏమో ఆ బీడీముక్క తాత చేతులో పెట్టేశాడు। తేలిగ్గా నిట్టూర్చేను నేను.

"థోడా మాచెస్ హైతో దేదో బాబూ।" తాతకు మరో సమస్య ఎదురయింది, తీరా బీడీముక్క దొరికాక అది కాల్చుకుందుకి నిప్పులేదు।

ఇంతలో స్పెషల్ స్క్వాడ్ ప్రత్యక్షమై రెండువేపుల నుంచీ టికట్ చెకింగ్ మొదలుపెట్టేరు. వారివెంట యమభటుల్లా పోలీసులున్నారు.

"థోడా మాచెస్ దేదో భాయీ।" తాత ఆక్రందన। నాకు మరో దిగులు పట్టుకుంది తాతదగ్గర టికెట్ ఉందోలేదో అని। ఓ T. T. E తాతను సమీపించి "టికెట్ దిఖావ్।" అని గదమాయించేడు. అప్పుడే ట్రైన్ సికింద్రాబాద్ ప్లాట్ ఫారమ్‌పై ప్రవేశించింది.

టికట్ అడగ్గానే తాత తడబడ్డాడు। బీడీ ముక్కని ఓ చేత్తో పట్టుకుని మరో చేత్తో జేబు వెతుక్కున్నాడు;తాత ముఖం వెలవెలబోవటం గమనించేను. తను కూచున్నచోట, కాళ్ళ దగ్గర గాభరాగా వెదుకుతున్నాడు. టి. టి. ఇ. ముఖం జేవురించింది। 'ఉల్లో బద్మాష్।'అంటూ మెడపైగా చొక్కా కాలర్ పట్టుకుని తాతని లేపేడు। తాత చేతులో బీడీ ముక్క అలానే ఉంది:

'హమ్ టికట్ ఖరీదా. కిదర్ ఘూమ్ గయా।' అంటూ గాద్గదికంగా గొణిగే తాతని అప్పుడే ఆగిన ట్రైన్ లోంచి కిందికి తోశేడు టి. టి. ఇ. ఉర్దూలో తిడుతూ।

'గాలీ మత్ దో. హమ్‌నే టికట్ ఖరీదా।' అంటూ ప్లాట్‌ఫారమ్ మీద పడిన తాత జేబులోంచి పసుపురంగు టికెట్ కింద పడింది. కిందపడిన టికెట్ పోలీస్ అందుకుని టి. టి. ఇ. చేతులో పెట్టేడు.

'చలో అబ్‌కేలియే తుమ్ బచ్ గయా" అంటూ టి. టి, ఇ. వెళ్ళిపోయాడు.

వాళ్ళటు వెళ్ళగానే తాతకోసం చూశేను। ఎటుపోయాడో అతని జాడే కనిపించలేదు। ఇంతకీ ఆ బీడీపీకయినా కాల్చుకున్నాడో లేదో అనుకుంటూ ట్రైను దిగి స్టేషన్ బైటకి వచ్చేను.

అక్కడ ఓ మూలగా పల్లీలమ్మే కుర్రాడి దగ్గరున్న నిప్పు ముంతలో ఆ ఎంగిలిబీడీ పీక కాల్చుకుంటూ కనిపించేడు తాత।

తన్మయంలో బీడీముక్క కాల్చుకుంటున్న తాతనిచూసి సంతోషించాను.


(సమాప్తం)

అనామిక

# ★★ నేను ★★

"రసస్రవంతి" "కావ్యసుధ"

సుదీర్ఘ మైన చీకటి పథములో
ఆత్మ విశ్వాసమనే జ్యోతిని వెలిగించి
కాలమనే కాళరాత్రి యొక్క
చీకటిని చీల్చుకుంటు
ఆకలిని వోర్చుకుంటు
"అవినీతి" అరణ్యాల మధ్య నుండి
"అన్యాయపు" పులుల అరుపులు వింటు
అసువులు చేతపట్టుకొని
ఆశలు వదిలి పెట్టుకొని
అడుగులో అడుగు వేసుకుంటు
అలసిన శరీరాన్ని మోసుకుంటు
బిక్కు బిక్కుమంటు వొక్కడినే
నడచిపోతున్న నాకు....
"పాప"మనే పచ్చిక పడకమీద
పసందుగా పడుకున్న "మూర్ఖ" మృగరాజు
"మోసాలు" అనే మీసాల బింకంతో
తీవిగాలేచి నా వైపుచూసి
"అక్రమ" దారిగుండా
"అవినీతి" పొదలగుండా
ఛాతిని విరుచుకుంటు
మూతిని తుడుచుకుంటు
"నీతి" నీటిపై గల
"వంచెన" వంతెనపై నుండి
వడివడిగా వస్తున్నట్లు కనబడగానే
అక్కడే నిలచిపోయాను
అప్పుడే జడసిపోయాను
చమటతో తడిసిపోయాను
కుప్పలా కూలిపోయాను.



అంధ గాయని సుబద్రకి 500 రూ॥ బహుమతిగా యిచ్చిన
శ్రీ డి. రామానాయుడు, సుబద్ర, శ్రీ మోదుకూరి జాన్సన్,
శ్రీ కాట్రగడ్డ నరసయ్య.



## సోగ్గాడు

విజయవాడ మనోరమ హోటల్‌లో జరిగిన సోగ్గాడు "ఇష్టాగోష్టి"లో పత్రికా విలేఖరులు, రచయితలు, ప్రముఖులు పాల్గొన్నారు. నిర్మాత డి.రామానాయుడు, మోదుకూరి జాన్సన్ శ్రీబాలమురుగన్ శ్రీమార్తాండ పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అంధురాలు మాంటిసోరీ స్కూల్ సంగీత టీచరు కుమారి సుభద్ర మధురంగా పాడిన పాటకు ముగ్ధులై రామానాయుడు గారు తక్షణం 500 రూ॥లు ఆమె వాయిద్యాలను కొనుక్కోగలందులకు బహూకరించారు.

## "మాయింటి దేవుడు"

శ్రీ బి. వి. ప్రసాద్ దర్శకత్వం నిర్వహించిన చక్రపాణి మూవీస్ వారి "మా యింటి దేవుడు" వర్ణచిత్రం జనవరి 23న విడుదల అగుచున్నది.

అభ్యుదయ భావాలు గల యువ దర్శకులు శ్రీ బి. వి. ప్రసాద్‌గారి దర్శకత్వంలో రూపు రేఖలు దిద్దుకున్న యీ


కానుకగా ఆంధ్రదేశంలో విడుదలకు సిద్ధంగా వుంది.

హృదయాలని పులకించే సంగీతాన్ని అందించిన కె. వి. మహదేవన్, మున్నెన్నడూ తాను నటించని కొత్త తరహా పాత్రలో శోభన్‌బాబు, శృంగార నటి మంజుల, హాస్య చక్రవర్తి రాజబాబు, మరియు అంజలి, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, జయమాలిని, హలం మొ॥


## "జరుగుతున్న కథ"

ఉడుకురక్తం ప్రవహించే నవయువకులు, కష్టం అనేది తెలియక తల్లి, తండ్రులు పంపే పైకం ఖర్చు చేస్తూ విలాసంగా జీవితాన్ని గడిపే విద్యార్థులకు చక్కగా, నేర్పుగా పాఠం చెప్పగలిగిన చిత్రం. వి. రామకృష్ణారావు సమర్పించు వెంగమాంబ మూవీస్‌వారి "జరుగుతున్న కథ"

రాజమండ్రి పరిసర ప్రాంతంలో పూర్తిగా ఔట్‌డోరులో పూర్తి చేసిన యీ చిత్రంలో చంద్రమోహన్, దేవదాసు, సాక్షి రంగారావు, కాకరాల, సుమిత్ర, కె. విజయ, మరియు రావు గోపాలరావు పాల్గొనే యీ చిత్రానికి కథ; జి. యస్. సూరి. సంగీతం: సత్యం, నిర్మాత: పి. వెంగళరెడ్డి,



"పిచ్చిమారాజు"లో చిత్రంలో ఒక సన్నివేశం



"శ్రీ రాజేశ్వరి విలాస్ కాఫీక్లబ్" చిత్రంలో
రమాప్రభ, పద్మనాభం, అల్లు రామలింగయ్య, నారాయణ.

స్క్రీన్ ప్లే: దర్శకత్వం: జి శేషగిరి రావు.

## "కోటలో పాగా"

జానపద చిత్రాలను ప్రత్యేక పరవడిలో చిత్రించి "జానపద బ్రహ్మ' అనే బిరుదు నార్జించిన శ్రీ బి. విఠలాచార్య సృష్టించిన చిత్ర విచిత్ర గాథే "కోటలో పాగ". ఈ చిత్రం దాదాపు పూర్తి అయింది. అన్ని హంగులూ పూర్తిచేసుకొని త్వరలో ఆంధ్రుల అభిమానాన్ని పొందుటకు సిద్ధముగా ఉన్నది.

ఆపదలోవున్న రాజకుమారి "జయసుధ"కు ఏలుగుబంట్లు అడుగడుగునా సాయపడడం, ఎనిమిదికాళ్ళ ఏనుగు నయనానందముగా డాన్స్ చేయటం యీ చిత్రంలో వింతలు.

హీరో రామకృష్ణ, జయసుధ, రాజబాబు, జయమాలిని, సత్యప్రియ, రాజనాల (ఆంధ్రుల ఏకైక విలన్). ముక్కామల ముఖ్య పాత్రలను పోషించిన యీ చిత్రానికి జి. కె. మూర్తి సంభాషణలను, విఠలాచార్య దర్శకత్వం వహిస్తున్నారు. పూర్ణా విడుదల.

## "భక్త కన్నప్ప"

ఒక జన్మలో అర్జునుడే, మరుజన్మలో ప్రథమార్థం తిన్నడుగా, ద్వితియార్థం కన్నప్పగా జీవిస్తాడు. పై మూడు పాత్రలను శ్రీ కృష్ణంరాజు చెయ్యడం 'చిత్రంలోని ప్రత్యేకత, దర్శకుడు శ్రీ బాపు గారి దర్శకత్వంలో మధుర మనోహరంగా రూపురేఖలు దిద్దుకుంటున్న చిత్రమే "భక్త కన్నప్ప."

బుట్టాయగూడెం, ఏలేశ్వరం, పాడేరు మొదలగు ప్రాంతాలలో చిత్రీకరించిన యీ చిత్రానికి ఆరుద్ర. వేటూరి, సుందరరామమూర్తి, నారాయణరెడ్డిగార్లు వ్రాసిన పాటలకు సుశీల, రామకృష్ణగార్ల గాన మాధుర్యానికి, ఆదినారాయణరావు - సత్యంగార్లు సంగీత మాధుర్యమును కూర్చగా నాల్గు పాటలు రికార్డు చేయబడి

నాయి.

ఈ చిత్రంలో కృష్ణంరాజు, వాణిశ్రీ, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, రాజబాబు, జయమాలిని మొదలగువారు నటనా కల్పనకు దర్శకత్వం : బాపుగారు, నిర్మాత : శ్రీ యు. వి. సూర్యనారాయణ రాజు. విడుదల : లక్ష్మీఫిలింస్.

ఈ షూటింగుకి పాత్రికేయులందర్నీ ఆహ్వానించి అన్ని ఏర్పాట్లుచేసి ఆదరించిన లక్ష్మీఫిలింస్‌వారికి అభినందలు.



“పిచ్చిమారాజు” చిత్రంలో మంజుల

Edited and Published by Smt. B. Vijaya Lakshmi Raj at 33-13-1. Seetharampuram Vijayawada-4 and Printed by her at Swatantra Art Printers, Vijayawada-4. Regd. No. H/VJ 72